ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 23.06.2024 సమయం : 12.30గంటలు

ముఖ్యాంశాలు

1. 18వ లోక్‌సభ తొలి సమావేశాలు రేపు ప్రారంభమవుతాయి.
2. NEET-UG పరీక్షలో అదనపు మార్కులు వచ్చిన 15 వందల 63 మంది అభ్యర్థులకు ఈ మధ్యాహ్నం 2 గంటలకు మళ్ళీ పరీక్ష నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలిపింది.
3. విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డా. ఎస్. జైశంకర్ ఈరోజు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో పర్యటించనున్నారు.
4. దేశంలోని పలు రాష్ట్రాలలో వచ్చే మూడు - నాలుగు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.
5. పురుషుల ఐసీసీ టీ20 ప్రపంచ కప్ పోటీలలో ఆఫ్ఘానిస్తాన్, ఆస్ట్రేలియా జట్టు పై సంచాలనాత్మక విజయం సాధించింది.

------------------------

**PARLIAMENT SESSION**

18వ లోక్‌సభ తొలి సమావేశాలు రేపటి నుంచి ప్రారంభమవుతాయి. ఈ సమావేశాల్లో కొత్తగా ఎన్నికైన సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తారు. ప్రొటెం

స్పీకర్‌గా నియమితులైన బీజేపీ సీనియర్ ఎంపీ భర్తృహరి మహతాబ్ కొత్తగా ఎన్నికైన సభ్యుల చేత ప్రమాణం చేయిస్తారు. కొత్త లోక్‌సభ స్పీకర్ ఎన్నిక ఈ నెల 26న జరుగుతుంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 27న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అదే రోజున రాజ్యసభ సమావేశాలు ప్రారంభమవుతాయి. వచ్చే నెల 3వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగుస్తాయి.

**NSD**

--------------------------------------

**REV. NEET-RETEST**

NEET-UG పరీక్షలో అదనపు మార్కులు వచ్చిన 15 వందల 563 మంది అభ్యర్థులకు ఈ రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల 20 నిమిషాల వరకు పునఃపరీక్ష నిర్వహించబడుతుంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఉన్నత స్థాయి కమిటీ నివేదికపై సుప్రీం కోర్ట్ పరిశీలన ప్రకారం పునఃపరీక్ష నిర్ణయం తీసుకున్నట్లు NTA తెలిపింది. రీ-ఎగ్జామినేషన్‌కు హాజరు కాకూడదనుకునే అభ్యర్థుల ఫలితాలను గత నెల 5న నిర్వహించిన పరీక్షలో పొందిన వాస్తవ మార్కుల ఆధారంగా ప్రకటిస్తామని NTA పేర్కొంది.

**NSD**

----------------------

**NEET-PG EXAMINATION POSTPONE**

అయితే ఈ రోజు జరగాల్సిన నీట్-పీజీ ప్రవేశ పరీక్ష వాయిదా పడింది. కొన్ని పోటీ పరీక్షల సమగ్రతపై ఇటీవల వచ్చిన ఆరోపణలను పరిగణనలోకి తీసుకుని ఈ

నిర్ణయం తీసుకున్నట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. వైద్య విద్యార్థుల కోసం నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ నిర్వహించే నీట్-పీజీ ప్రవేశ పరీక్ష ప్రక్రియ పటిష్టంగా చేపట్టలాని మంత్రిత్వశాఖ నిర్ణయించింది. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

---------------------

## NEET-CBI

NEET (UG) పరీక్ష 2024లో జరిగిన అవకతవకలను సమగ్ర దర్యాప్తు చేయడానికి విద్యా మంత్రిత్వ శాఖ కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐకి అప్పగించింది. పరీక్షల నిర్వహణను, విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఏదైనా వ్యక్తి లేదా సంస్థ ప్రమేయం ఉన్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని పునరుద్ఘాటించింది. పబ్లిక్ పరీక్షల్లో అక్రమ మార్గాలను నిరోధించేందుకు కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ ఎగ్జామినేషన్ చట్టం, 2024ని కూడా రూపొందించింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) గత నెల 5న నీట్ (యూజీ) పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే..

**NSD**

---------------------------

## NEET - ARREST

మరోవైపు నీట్ (UG) పరీక్ష 2024లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై జార్ఖండ్‌లోని డియోఘర్ జిల్లాకు చెందిన ఆరుగురిని బీహార్ పోలీసులు అరెస్టు చేశారు. బీహార్ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం కేసు దర్యాప్తు చేస్తోంది.

**NSD**

-------------------

**LADAKH-KARGIL WAR**

కార్గిల్ యుద్ధంలో అద్భుతమైన పోరాటాన్ని ప్రదర్శించి భారత దేశానికి విజయాన్ని సాధించిన భారత సేనకు నివాళులర్పిస్తూ లద్దాక్ లోని కాలుబార్ యుద్ధ స్మారకాన్ని ప్రదర్శకుల వీక్షనార్థం ఈరోజు నుంచి ప్రారంభించారు. జులై 26న 25వ కార్గిల్ విజయ్ దివస్ ను జరుపుకుంటారు. దేశ సరిహద్దుల్లో గల కాలుబార్ ప్రాంతాన్ని శత్రుమూకలు ఆక్రమించుకున్నప్పుడు భారత సేన వీరత్వాన్ని ప్రదర్శించి తిరిగి స్వాధీనం చేసుకుంది. అప్పటి పోరాటంలో భారత సేనతో పాటు ఆ ప్రాంత ప్రజలు యుద్ధంలో ముఖ్య పాత్ర పోషించి కాలుబార్ ను తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

**NSD**

------------------------

**PM-SHYAMA PRASAD**

అమరవీరుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ కి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. భారతమాత సేవకు డాక్టర్ ముఖర్జీ తన జీవితాన్ని అంకితం చేశారని సామాజిక మాధ్యమం సందేశంలో మోదీ పేర్కొన్నారు. డా. ముఖర్జీ వ్యక్తిత్వం ప్రభావశీలమైనదని, భారతదేశపు ప్రతి తరానికి స్ఫూర్తినిస్తూనే ఉంటుందని ప్రధాన మంత్రి అన్నారు.

**NSD**

--------------------------

**Bandi Sanjay**

భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యామాప్రసాద్ ముఖర్జీ దేశ ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యత ఇచ్చారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా బీజేపీ కార్యాలయంలో ముఖర్జీ చిత్ర పటానికి బండి సంజయ్ పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. దేశం కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ఏకైక జాతీయ పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్ లో ఏకైక ప్రతిపక్ష నేత కూడా ఆయనేనని బండి సంజయ్ పేర్కొన్నారు.

**PTC, KNR**

-----------------------------------

## EAM-UAE VISIT

విదేశాంగ శాఖ మంత్రి డా. ఎస్. జైశంకర్ ఈరోజు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో అధికారిక పర్యటన జరపనున్నారు. పర్యటన లో ఆ దేశ విదేశాంగ మంత్రి తో విస్తృతమైన చర్చలు జరుపుతారు. ఇరు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం, ప్రాంతీయ, ప్రపంచ పరిణామాలను సమీక్షించడానికి ఈ పర్యటన దోహదం చేస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

----------------------------

## IMD-WEATHER UPDATED

రానున్న నాలుగు రోజుల పాటు కేరళ, కర్ణాటక, గోవా రాష్ట్రాలలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. తమిళనాడులోని కొన్ని ప్రాంతాలలో, మహారాష్ట్ర, గుజరాత్ లలో కూడా ఉరుములు, మెరుపులతో

కూడిన అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. రానున్న మూడు రోజులలో మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్, ఒడిషా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాలు, జార్ఖండ్, బీహార్, తూర్పు ఉత్తర ప్రదేశ్ లోని కొన్ని ప్రాంతాలలో నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఈశాన్య భారతం, పశ్చిమ బెంగాల్ లోని హిమాలయ ప్రాంతాలలో రానున్న ఐదు రోజులు పాటు భారీ నుంచి అధి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని శాఖ తెలిపింది. రానున్న రెండు నుంచి మూడు రోజుల పాటు ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, రాజస్తాన్, జమ్ముకాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ లలో ఉరుములు మెరుపులతో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మరోవైపు పశ్చిమ ఉత్తర ప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీఘుడ్, ఢిల్లీలలో రానున్న రెండు రోజుల పాటు వడగాలులు వీచే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

----------------------------

**TELANGANA - COAL MINISTER**

సింగరేణి కాలరీస్ సంస్థలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అక్రమాలపై విచారణకు ఆదేశించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు కుటుంబం సింగరేణిని దోచుకుని నాశనం చేశాయని నిన్న సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వపు లోపభూయిష్ట నిర్ణయాలు సింగరేణిని ఆర్థికంగా దెబ్బతీశాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణిలో జరిగిన

అక్రమాలు, బిల్లుల అవకతవకలపై సమగ్ర విచారణకు ఆదేశించాలని కిషన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ హయాంలో సింగరేణిలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వం తరఫున లేఖ రాస్తానని చెప్పారు. సింగరేణి ప్రైవేటీకరణపై బీఆర్ఎస్ ఆరోపణలను కిషన్ రెడ్డి తోసిపుచ్చారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా కేంద్రం పారదర్శకంగా బొగ్గు గనులను వేలం వేస్తోందన్నారు. సింగరేణిలో రాష్ట్రానికి 51 శాతం వాటా ఉండగా, కేంద్రానికి 49 శాతం వాటా ఉందని, సింగరేణిని ప్రైవేటీకరించబోమని స్పష్టం చేశారు.

**NSD**

---------------------------

**MANDAVIYA-OLYMPIC DAY**

అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవ సందర్భంగా కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా శుభాకాంక్షలు తెలిపారు. ఐక్యతను, శాంతిని పెంపొందించడంలో క్రీడలు శక్తివంతమయినవని, ప్రతి ఒక్కరు క్రీడా సంబరాలు జరుపుకోవాలని సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. 2024 పారిస్ ఒలింపిక్స్ కు సిద్ధమవుతున్న క్రీడాకారులకు మంత్రి తన శుభాకాంక్షలు తెలిపారు. 'లెట్స్ మూవ్ అండ్ సెలబ్రేట్' శీర్షికన 2024 అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని ప్రతి ఏటా జూన్ 23న జరుపుతారు, ఈ దినోత్సవం తొలుత 1948 లో ప్రారంభమయ్యింది.

**NSD**

------------------------------

## AFG-AUS T20 WORLD CUP

పురుషుల ఐసీసీ టీ20 ప్రపంచ కప్ పోటీలలో భాగంగా జమైకాలోని కింగ్స్ టౌన్ లో ఈ ఉదయం జరిగిన మ్యాచ్ లో ఆఫ్ఘానిస్తాన్ జట్టు ఆస్ట్రేలియా జట్టు పై సంచాలనాత్మక విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేపట్టిన ఆఫ్ఘానిస్తాన్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 148 పరుగులు చేసింది. ప్రతిగా ఆస్ట్రేలియా 19.2 ఓవర్లలో 127 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఆఫ్ఘానిస్తాన్ ఆల్ రౌండర్ గుల్ బదీన్ నయిబ్ కీలకమైన 4 వికెట్లు తీసి విజయంలో కీలక పాత్ర పోషించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు పొందారు.

**NSD**

---------------------------

**SANJIO　　　　　　DP-I　　　　　　23.06.2024**

**IMD-WEATHER UPDATED**

India Meteorological Department (IMD) has forecast very heavy rainfall over Kerala, Karnataka and Goa during the next four days. Similar conditions accompanied with thunderstorm and lightning is also likely in parts of Tamil Nadu, Maharashtra and Gujarat. IMD has said that conditions are favourable for further advance of Southwest Monsoon into of Madhya Pradesh, Chhattisgarh, Odisha, Gangetic West Bengal, Jharkhand, Bihar and some parts of East Uttar Pradesh during next three days. In North Eastern India and Sub-Himalayan West Bengal, heavy to very heavy rainfall will continue to prevail for the next five days. The weather department further said that thunderstorm and lightning accompanied with gusty winds is likely to prevail over Uttarakhand, Uttar Pradesh, Rajasthan, Jammu and Kashmir and Himachal Pradesh for the next two to three days.

Meanwhile, heat wave conditions at isolated places over west Uttar Pradesh, Punjab, Haryana, Chandigarh and Delhi is likely for the next two days and will abate after that.

**<><>ARPITA/1119**

**SANJIO DP-I 23.06.2024**

**EAM-UAE VISIT**

External Affairs Minister Dr. S. Jaishankar will pay an official visit to the United Arab Emirates, today. During the visit, the Minister will have meeting with his UAE counterpart on wide-ranging issues of the partnership. The External Affairs Ministry said that the visit will provide an opportunity to review the entire spectrum of comprehensive strategic partnership between India and UAE and regional and global developments.

**<><>ARPITA/1022**

**SANJIO DP-I 23.06.2024**

**MANDAVIYA-OLYMPIC DAY**

Youth Affairs and Sports Minister Dr. Mansukh Mandaviya extended his greetings of the International Olympic Day. In a social media post, He called upon everyone to celebrate the power of sports in promoting unity and peace. Dr. Mandaviya further hailed all athletes for their passion, commitment and achievements in the field of sports. The Minister further extended his best wishes to the athletes as they prepare for the Paris Olympics 2024. The theme for International Olympic Day 2024 is 'Let's Move and Celebrate. Olympic Day, established in 1948, is a global celebration of sport and physical activity held annually on 23rd June.

**<><>ARPITA/1003**

**SANJIO DP-I 23.06.2024**

**PM-SHYAMA PRASAD**

Prime Minister Narendra Modi paid respectful tributes to eminent thinker and educationist Dr. Shyama Prasad Mukherjee on his martyrdom day. In a social media post, Mr. Modi said that Dr. Mukherjee had dedicated his life in the service of Mother India. The Prime Minister further added, Dr. Mukherjee's dynamic personality will continue to inspire every generation of the country. **<><>ARPITA/0918**

**SHUKLA DP-I 23.06.2024**

**REV. NEET-RETEST**

A re-test of all the one thousand 563 candidates appeared in the NEET-UG examination will be held today who got the grace or compensatory marks in the examination. In a notification issued earlier this month, National Testing Agency said that the re-examination will be conducted from 2 PM to 5:20 PM. The NTA said, the decision of re-test has been taken according to the Supreme Court's observation on the report of NTA's High Powered Committee, the grace or compensatory marks awarded to all one thousand 563 students stand withdrawn. It has been also stated by the NTA that the results of those affected candidates who do not wish to appear for the re-examination will be declared based on their actual marks obtained in the examination conducted on 5th of last month.

<><>BHUPENDRA/ARPITA/0915

**SHUKLA : PAWAN MP-I 23.06.2024**

**TELANGANA - COAL MINISTER**

Union Coal and Mines Minister G Kishan Reddy has demanded the Telangana Government to order a probe into the earlier BRS government's misdeeds in the Singareni Collieries Company Limited (SCCL). Addressing the media last evening, the minister alleged that the BRS government and its Chief K Chandrasekhar Rao's family had destroyed the Singareni by looting it. He said the BRS government had damaged Singareni financially through its flawed decisions. Mr Kishan Reddy said if the Congress government is sincere, it should order a thorough investigation into the loot and the manipulation of bills in Singareni. He also said he will write a letter on behalf of the Central Government seeking an inquiry into the misdeeds that took place in Singareni during BRS rule. Ruling out BRS allegations about privatisation of Singareni, Mr Reddy said the Centre is auctioning coal mines transparently in line with the Supreme Court's verdict. He made it clear that Singareni will not be privatised. The State has 51 per cent stakes in Singareni while the Centre has 49 percent.

**MS LAKSHMI/HYDERABAD/MAIL/0740**

**SANJIO:HC DP-I**
**23.06.2024**
**LADAKH-KARGIL WAR**

In Ladakh, as a tribute to the heroes of the Kargil War, the Indian Army has opened the Khalubar War Memorial to tourists. This opening ceremony was part of the 'Forever in Operations' Division's Pre-Kargil Vijay Diwas celebrations as this year, the country will celebrate the 25th anniversary of Kargil Vijay Diwas on 26 July. Located in the renowned Aryan Valley this memorial commemorates the bravery and sacrifices of soldiers who fought to reclaim the valley during the war.

Khalubar, a serene valley near the border, became a focal point during the Kargil War when enemy forces captured it. The area was recaptured by the valiant efforts of Indian soldiers, including Captain Manoj Pandey, whose heroic actions are now immortalized at the memorial. Alongside the military, the local men and women played a pivotal role in the battle, cementing the valley's historical and cultural significance.

The Pre-Kargil Vijay Diwas celebrations also featured a 'Trek to Battle Site' led by Brig OP Yadav, YSM (Retd). <><> **Anayat Ali, Kargil, MAIL, 1057 HRS**

**SANJIO DP-II 23.06.2024**
**AFG-AUS T20 WORLD CUP**

In the ICC Men's T20 World Cup Cricket, Afghanistan orchestrated a shocking defeat over Australia by 21 runs in Super 8 fixture at Kingston in Jamaica, this morning. Put in to bat first, Afghanistan posted a total of 148 for 5 in 20 overs. In response to chase down the target of 149 runs, Australia was bowled out for 127 in 19.2 overs. Afghan all-rounder, Gulbadin Naib took 4 crucial wickets and was adjudged the Player of the Match award.

**<><><> OMVESH/NET/1113**

**SANJIO DP-II 23.06.2024**
**INDIA TENNIS SUMIT NAGAL**

Indian tennis star Sumit Nagal has secured his spot in the men's singles event at the upcoming 2024 Paris Olympics, marking his second

appearance at this prestigious competition. Nagal, who previously competed at the Tokyo Games and reached the second round, will be joined by India's men's doubles pair, Rohan Bopanna and N Sriram Balaji. Bopanna, a seasoned top-10 player, selected Balaji as his partner, a decision endorsed by All India Tennis Association.

Nagal's qualification was boosted significantly by his recent victory at the Heilbronn Challenger earlier this month. This season, Nagal has clinched two Challenger titles, including the Heilbronn Challenger and the Chennai Challenger.

**<><><>JIGYASA/NET/1117 HRS**